క్లుప్తంగా

గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ



ఊట్కూరు: మండలంలోని సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి నూతన గృహప్రవేశానికి ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. వేడుకల్లో పాల్గొని సర్పంచ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గృహప్రవేశానికి హాజరైయ్యారు. కార్యక్రమంలో జెడ్పీమాజీ వైస్ చైర్మన్ గరిడి నింగిరెడ్డి, పేట ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అరవింద్‌కుమార్, లక్ష్మారెడ్డి, వెంకట్రామారెడ్డి, బసిరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు స్వీట్ల పంపిణీ

ఊట్కూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా ప్రయాణికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యజ్ఞదత్, మోహన్‌రెడ్డి, అశోక్‌కుమార్, కొప్పు శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మందులు అందుబాటులో ఉంచాలి

మరికల్: మండల కేంద్రంలోని పశువైద్యాశాలలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని రైతులు హన్మంతు, రాములు, వెంకటయ్య అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ రెండుఏళ్ల నుంచి పశు ఆస్పత్రిలో మందులు లేక ప్రైవేట్ వెటర్నరీ దుకాణాలకు పంపిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పశువుల వ్యాధులకు సంబంధించి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు.

బాధితుడికి పరామర్శ



ఊట్కూరు: మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌గౌడ్ అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం ఉదయం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యసిబ్బందిని కోరారు.

చౌడేశ్వరీ ఆలయంలో హోమం

ఊట్కూరు: మండలంలోని చౌడేశ్వరీ ఆలయం వద్ద భక్తులు శనివారం ఘనంగా హోమం నిర్వహించారు. గతనెల రోజుల క్రితం చౌడేశ్వరీ మాత విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మండలంలోని వారంరోజులపాటు ప్రత్యేకపూజలు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు హన్మంతు, పెద్ద తోటప్ప, మోనప్ప, చిన్న తోటప్ప, భీం తదితరులు పాల్గొన్నారు.

మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు



మరికల్: పేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పర్ణికారెడ్డి విజయం సాధించడంతో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు కడప రాయుడి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మెట్లకు 101 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రవి, ఆంజనేయులు, రఘుపతిరెడి నరేష్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై అవగాహన



కోయిల్‌కొండ: కేశ్వాపూర్‌లో శనివారం రైతులకు కూరగాయల సాగుపై కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ సహాయ అధికారి రవిశంకర్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా 30మంది రైతులకు ఐపీఎం కిట్స్‌ను పంపిణీ చేశారు. పలు సూచనలు సలహాలు అందించారు. సర్పంచ్ మొగులయ్య, రైతులు పాల్గొన్నారు.

పత్తి ధర ఢమాల్

- మార్కెట్‌లో స్థిరంగా లేని ధరలు
- పెట్టుబడులు రాని వైనం
- అధిక ధరల కోసం వేచి చూస్తున్న రైతులు



డీసీఎంలో రాయచూర్‌కు తరలిస్తున్న పత్తి

మరికల్: మార్కెట్‌లో పత్తి ధరలు స్థిరంగా లేకపోవడంతో రైతులు విక్రయానికి ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది దిగుబడి గణనీయంగా పడిపోవడంతో ఉన్న పత్తికైనా అధికంగా ధర పలికితే ఉపశమనం కలుగుతుందనే భావనలో రైతులు ఉన్నారు. ఈ ఏడాది జిల్లాలో 1.96 లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగుచేశారు. ఆశించిన వర్షాలు లేక దిగుబడి ఆశించినస్థాయిలో రాలేదు. ఎకరానికి మూడు నుంచి ఐదు క్వింటాళ్ల పత్తిదిగుబడి రావడం గగనంగా మారింది. మొదటి నుంచి పత్తి ధరలు మార్కెట్‌లో ఆశించిన స్థాయిల్లో లేక రైతులు వచ్చిన ధరకే పత్తిని అమ్ముకోవడంతో నష్టాలను మూటకట్టుకున్నారు. ప్రారంభంలో క్వింటాల్‌కు రూ.7, 200 నుంచి రూ. 6,500కి పడిపోయింది. ధరలు తగ్గడంతో జిల్లాలో 4 జిన్నింగ్ మిల్లులు ఉన్నా ఎక్కడా అమ్మకాలు ఊపందుకోలేదు. కొందరు రైతులు రాయిచూర్ మార్కెట్ యార్డుకు పత్తిని తరలిస్తున్నారు.

ఇళ్లలోనే నిల్వ..

గత పక్షం రోజుల నుంచి పత్తి ధరలో మార్పులు రావడంతో రైతులు పత్తి అమ్మే విషయంలో వేచి చూస్తున్నారు. గతేడాది రైతుల నుంచి చాలా వరకు పత్తి అమ్మకాలు జరిగిన తర్వాత క్వింటాల్ పత్తి రూ. 9,500 వేల వరకు ధర పలికింది. ఈసారి కూడా అలాగే జరుగుతుందన్న నమ్మకంతో చాలా వరకు రైతులు అమ్మడం లేదు. ధరలు తగ్గడంతో ఇళ్లలోనే నిల్వచేసుకున్నారు. ఎన్ని ఇబ్బందులున్నా. పత్తిని తక్కువ ధరకు అమ్ముకునేందుకు ఇష్టపడటం లేదు. మరో 20రోజుల్లో పొలాల్లో పత్తిని తీయడం పూర్తి కానుంది. అయినప్పటికీ ధరల పెరుగుదల కోసం ఎదురు చూస్తున్నారు. వ్యాపారులు గ్రామాల్లో లారీలు పెడుతున్నా. రైతులు పత్తి అమ్మకాలకు ఆసక్తి చూపడం లేదు. దీంతో లారీలు ఖాళీగా తిరిగి వస్తున్నాయి. జిన్నింగ్ మిల్లులు వెలవెలబోతున్నాయి. ఈ ఏడాది పత్తి దిగుబడి ఎకరానికి మూడు నుంచి ఐదు క్వింటాళ్లు మాత్రమే రావడంతో ధర పెరిగితేనే పెట్టిన పెట్టుబడి వస్తుందని రైతులు భావిస్తున్నారు.

గతేడాది నష్టపోయా..



నాలుగు ఎకరాల్లో పత్తి వేశాను. కాని ఈ సారి అధిక వర్షాలతో పత్తిపంట దెబ్బతిన్నది. ప్రస్తుతం పది క్వింటాళ్ల పత్తి అమ్మకానికి ఉంది. కాని ఇప్పుడున్న ధరకు అమ్మితే పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. ధర పెరుగుతుందని ఆశతో ఉన్నాను. ప్రభుత్వం పత్తికి కనీస మద్దతు ధర ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలి.

- బీరప్ప, రైతు, మరికల్

క్వింటాకు రూ. 8 వేలు ఉండాలి



పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా క్వింటాల్ పత్తికి మార్కెట్‌లో రూ. 8 వేలు ఉంటేనే ఎమైనా లాభాం వస్తోంది. లేకుంటే నష్టాలు రావడం ఖాయం. ప్రస్తుతం పది రోజుల నుంచి పత్తి ధరలు మార్కెట్‌లో స్థిరంగా లేకపోవడంతో పత్తిని తక్కువ ధరకే అమ్ముకుంటున్నాం.

- బాలప్ప, రైతు, కన్మనూర్

ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోస్గి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలోని కోస్గి బస్‌డిపోలో శనివారం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ అమలు చేసిన మహాలక్ష్మీ పథకాన్ని కాంగ్రెస్ నాయకులు, ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ మేరకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో కాంగ్రెస్ కౌన్సిలర్లు మంజుల, సంగీతతోపాటు ఇతర నాయకులు బస్సును ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రూ. 10లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు టీఐ ఆంజనేయులు, యాదయ్య, లాల్యనాయక్, మల్లయ్య, సాయిలు, కంట్రోలర్ రాజవర్ధన్, టీపీసీసీ సభ్యుడు వార్ల విజయ్ కుమార్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, గుండుమాల్ మండల అధ్యక్షుడు విక్రంరెడ్డి, కౌన్సిలర్లు ఇద్రీస్, భాను నాయక్, నాయకులు అన్న కిష్టప్ప, నాగులపల్లి నరేందర్, ఆసీఫ్, సలీం, వెంకట్రామ్‌రెడ్డి, రాస్నం బాల్‌రాజ్, హాజి, ఫెరోజ్‌తోపాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల మార్కెట్ డే



పాఠశాల ఆవరణలో మార్కెట్ డే నిర్వహణ



కొనుగోలు చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

దామరగిద్ద: మార్కెట్ డే సందర్భంగా మండల కేంద్రంలోని రేయిన్ బో పాఠశాల విద్యార్థులు కరస్పాండెంట్ రాఘవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కెట్ స్టాల్స్ ఎంతోగానే ఆకట్టుకున్నాయి. నిత్యవసర వస్తుల అమ్మకానికి స్టాల్ ఏర్పాటుచేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మార్కెట్ డేలో పాల్గొని విద్యార్థులు నిర్వహించిన స్టాల్స్‌తో కొనుగోలు చేశా రు. దీంతో విద్యార్థులు మార్కెట్ విధానం కొను గోలు అమ్మకాలు లాభ నష్టాలతో వేసుకొని తమ లె క్కలను సరిచేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గోకుల్‌నగర్‌లో అయ్యప్ప పడిపూజ



పడిపూజలో అయ్యప్ప ఊరేగింపు నిర్వహిస్తున్న స్వాములు

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని గోకుల్‌నగర్ అయ్యప్ప పడిపూజ శనివారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన మోనయ్య గురుస్వామి ఆధ్వర్యంలో రాజు ఇంట్లో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గణపతి, సుబ్రమణ్యస్వామికి అష్టోత్తర, అంగపూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామివారికి పంచామృతాభిషేకం, పూజలు చేశారు. అనంతరం 18మెట్లపై పడిని వెలిగించారు. ఈ మేరకు.. అయ్యప్ప మాలధారులు భజనలతో హోరెత్తించారు. అనంతరం స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మద్దూరు, చింతల్‌దిన్నే, పల్లెర్ల, తదితర గ్రామాలకు చెందిన మాలధారులు హాజరైయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ గ్రామానికి చెందిన ఉపేంద్ర, రమేష్ ఇద్దరు కలిసి శనివారం ఉదయం సొంతపనుల నిమిత్తం తమ బైక్‌పై మక్తల్ పట్టణానికి వెళ్లారు. వారు పనులు ముగించుకొని స్వగ్రామానికి వస్తుండగా పట్టణంలో జీపుకుఢీ కొట్టడంతో వారికి తీవ్ర గాయాలైయ్యాయి. ఈ ప్రమాదంలో రమేష్‌కు కాలు విరిగి పోగా, ఉపేంద్రకు తీవ్ర గాయాలు కావడంతో వారిని రాయిచూర్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం బాగుందని, ప్రాణపాయం లేదని వైద్యులు తెలిపారు.

చేప వంటకాల పేరిట మద్యం అమ్మకాలు

అమరచింత: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రదాన ఎడమ కాల్వలో ప్రతి సంవత్సరం ఈత కోసం వెళ్లిన యువకులు మద్యం మత్తులో నీటి ప్రవాహానికి కొట్టుకుపోతు ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ఎడమ కాల్వ సమీపంలో చేప వంటకాల తయారీ ఉండటంతో ప్రాజెక్టు సందర్శనార్థం వస్తున్న పర్యాటకులతో పాటు సమీపంలోని ఆయా గ్రామాల యువకులతో నిత్యం కిటకిటలాడుతుంది. వీటికి తోడు కొంతమంది అక్రమంగా మద్యంను చేప వంటకాల గుడారాల్లో విక్రయిస్తుండటంతో రోజురోజుకు సందర్శకుల సంఖ్య పెరుగుతుంది. మద్యం మత్తులో ప్రవహిస్తున్న కాల్వలో దిగే ప్రయత్నాలు చేస్తున్నారు.

జోరుగా ఇసుక దందా

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



ఇసుక తరలిస్తున్న ప్రాంతంలో ఏర్పడిన గుంతలు

మాగనూర్: మండలంలోని పలు గ్రామాల్లో యథేచ్ఛగా ఇసుకదందా కొనసాగుతోంది. కొందరూ అక్రమార్కులు మందిపల్లి, గజ్జరందొడ్డి, అడవిసత్యరం, మాగనూర్ గ్రామాల్లోని వాగులనుంచి నిత్యం ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. మాగనూర్ మండల పెద్దవాగు పరివాహక గ్రామాల్లో దందా జరుగుతున్నా.. స్థానిక అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలం నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుక తరలుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు స్పందించి ఇసుక అక్రమదందాపై ఉక్కుపాదం మోపాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై రెవెన్యూ ఆర్ఐ శ్రీశైలంను వివరణ కోరగా.. ఇసుక అక్రమంగా తరలిస్తున్న అంశం తమ దృష్టికి రాలేదని ఈ రోజు నుంచే ఆయాప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయించి, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటామని తెలిపారు.

గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు



మెట్టుగడ్డ వద్ద భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద బారులు తీరిన జనం

మహబూబ్‌నగర్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో భాగంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని పేర్కొని.. మార్గదర్శకాలు విడుదల చేయడంతో లబ్ధిదారులు శనివారం జిల్లా కేంద్రంలో అయా గ్యాస్ ఏజెన్సీల తంబ్ ఇంప్రెషన్ కోసం బారులు తీరారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ కోసం ఎదురుచూస్తున్నట్లు పలువురు తెలిపారు.

కరాటే విద్యార్థులకు సన్మానం



పతకాలు సాధించిన విద్యార్థులతో అకాడమీ ప్రతినిధులు

మహబూబ్‌నగర్ క్రీడలు: హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్‌షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్‌షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ మాస్టర్ జహంగీర్‌పాష ఖాద్రీ తెలిపారు. కటాస్ విభాగంలో మారియాబేగం, సూఫియాన్‌అలీ, మహ్మద్ అవేజ్, మహ్మద్ సాబేర్‌పాష బంగారు పతకాలు సాధించినట్లు వివరించారు. శుక్రవారం గాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో విద్యార్థులను సన్మానించారు. జిల్లా వాలీబాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి చెన్న వీరయ్య, కింగ్‌షోటోకాన్, అబ్దుల్‌జకీ, చైర్మన్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదినం



మక్తల్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మక్తల్: పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో శనివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్థానిక శ్రీపడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కుల చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో కేక్‌కట్ చేసి ఒకరికొకరు కేక్ తినుపించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహులు, మండల అధ్యక్షుడు గణేష్‌కుమార్, కట్ట సురేష్, రహీం పటెల్, కావలి తాయప్ప, అబ్దుల్ రహిమాన్, శంసోద్దిన్, నారాయణ, నర్సింహులు, మల్లేష్, ఎండీ సలాం, అశోక్, రవికుమార్, ఫయాజ్, అబ్దుల్, రాజేందర్, నర్సింహులు, కృష్ణయ్య పాల్గొన్నారు.

కోస్గి: కాంగ్రెస్ అధినేత్రి సోనియ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్‌వార్ల విజయ్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాము లు, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు నర్సింహులు, కౌన్సిలర్లు ఇద్రీస్, భాను నాయక్, నాయకులు అన్న కిష్టప్ప, నాగులపల్లి నరేందర్, రాస్నం బాల్‌రాజ్, ఆసీఫ్, సలీం, సురేష్, వెంకట్రాములు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో శనివారం సోనియగాంధీ జన్మదినం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ కృష్ణయ్య, మండల అధ్యక్షుడు వీరన్న, హరిష్, రామకృష్ణ, ఆనంద్‌కుమార్, రఘు, మొగులప్ప, ఆంజనేయులు, సత్యన్న, సూర్యప్రకాష్, రాజు, గోవర్ధన్, మల్లేష్, వెంకట్రామారెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో శనివారం సోనియగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్‌స్టాండ్ వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. కాంగ్రెస్ ప్రజల సంక్షేమంకోసం కృషిచేస్తుందని మండల అధ్యక్షుడు నరహరి అన్నారు. కార్యక్రమంలో ఆనంద్‌గౌడ్, లక్ష్మయ్యగౌడ్, బాలకృష్ణ, రఘువేందర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, ఖదిర్, జలిల్, యుసుఫ్, వెంకట్రములు, నారాయణ, నర్సింహులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రంలోని సోనియాగాంధీ జన్మదినాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. పార్టీ నాయకులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్, శరణ్యనాయక్, ఖాజా, లక్ష్మణ్, రఘు సమక్షంలో కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అంజప్ప, వెంకటప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మండల కేంద్రంలోని సోనియాగాంధీ జన్మదినాన్ని శనివారం రాజీవ్‌గాంధీ చౌరస్తాలో నిర్వహించారు. ఈ మేరకు.. పార్టీ అధ్యక్షుడు నర్సింహ, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శివరాజ్, చంద్రమోహన్, ఇబ్రహీం, సుభాష్, వీరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

నర్వ: సోనియాగాంధీ జన్మదినాన్ని శనివారం మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు.. మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో కేక్‌కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయ్యసాగర్, శరణప్ప, ఎంపీటీసీ నీరజ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి, వెంకటేష్ అయ్యపురెడ్డి పాల్గొన్నారు.

మాగనూర్: శనివారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా స్థానిక బస్టాండ్ చౌరస్తాలో కార్యకర్తలు, నాయకులు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, వాకిటి శ్రీనివాసులు, నర్సింహారెడ్డి, దండు సత్యనారాయణ, బస్వరాజ్, ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్, దేవప్ప తదితరులు పాల్గొన్నారు.



మద్దూరులో



నర్వలో ..



మరికల్‌లో

మేనిఫెస్టోను చిత్తశుద్ధితో అమలుచేయాలి



మాట్లాడుతున్న బి.వెంకట్

మహబూబ్‌నగర్ న్యూటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను చిత్తశుద్ధితో అమలు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు బి.వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సాగర్ పాల్గొన్నారు.

11న మెగా క్రిస్మస్ వేడుకలు

స్టేషన్ మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈనెల 11న జిల్లా కేంద్రంలోని ఎంబీసీ కళాశాల మైదానంలో మెగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు ఎంఆర్.సుందర్‌పాల్, బీఎస్.పరంజ్యోతి తెలిపారు. వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. హైదరాబాద్‌కు చెందిన ఇమ్మాన్యుయేల్ మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ జర్మియా ప్రసంగిస్తారని తెలిపారు.